## 1981 సంక్రాంతి కథల పోటీలో రు. 116/-లు కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

గదిలో లైటార్పేసుకుని కిటికీదగ్గర కుర్చీవేసు కూర్చున్నాను. చీకట్లో అప్పుడప్పుడు వెలుగుతోంది సిగరెట్. పొగ చీకట్లో కలిసిపోతోంది. కిటికీలోంచి అదే పనిగా చూస్తున్నాను. వీధి లైటు వెలుగులో పాతబడిన గోడమీద పిచ్చిమొక్క నిద్రపోతోంది. పదేళ్ళనించీ పగలూ రాత్రీ అనక అది అలాగ నిద్రపోతూనేవుంది. పదేళ్ళనించీ ఆ యింట్లో, ఆ వాటాలో అద్దెకుంటున్నాను.

ఆ యింట్లో డజను కుటుంబాలు అద్దెకుంటున్నాయి. ఈ పదేళ్ళలోనూ ఆ కుటుంబాల్లో అట్టే మార్పుల్లేవు. ఎవరి జీవితంలోనూ సుఖంలేదు. ఆనందంలేదు. నవ్వుతారు, ఏడుస్తారు, అరుస్తారు, దెబ్బలాడుకుంటారు, ఆడతారు, పాడతారు. అన్నీ యాంత్రికంగా జరుగుతాయి.

ఆ యింటికి పదేళ్ళనించీ మార్పులేదు. నా జీవితంలో పదేళ్ళనించీ మార్పులేదు. ఆ గోడమీది పిచ్చిమొక్కల్లో పదేళ్ళనించీ మార్పులేదు. ఆ పిచ్చిమొక్కలాగే నేనూ పదేళ్ళనించీ నిద్రపోతున్నాను.. అందరం నిద్రపోతున్నాం. దీర్ఘ నిద్ర.

ఈ రాత్రి నిద్రపోను!

నేలనించి ఒక అడుగు ఎత్తున గోడలోంచి లేచిందా పిచ్చిమొక్క. గుబురుగా పెరిగింది. ఎప్పుడూ పువ్వులు పూయలేదు. కాయలు కాయలేదు! కొత్త ఆకుకూడా వెయ్యలేదు. ఎప్పుడు పుట్టిందో, ఎప్పుడు పెరిగిందో తెలీదు మరి. పదేళ్ళనించీ చూస్తున్నాను. పదేళ్ళ కిందటెలాగుందో, ఇప్పుడూ అలాగే వుంది.

ఎవరో వస్తున్నారు.... ఇంకెవరు? బండరాతిలాంటి బొజ్జ తడుముకుంటూ వస్తున్నది ఆచారే. వాడే వాడే నా జీవితంలో విలన్. ప్రతిరాత్రీ పదిన్నరకి, పదకొండుకీ మధ్య వాడే. ఇప్పుడు వాడ్ని నేనేమీ అనదల్చుకోలేదు. ఈ చీకట్లోంచి. ఈ గదిలోంచి నేను చూస్తున్నటు వాడికి తెలీదు పిచ్చి మొక్క మీద ఉచ్చ పోసేస్తున్నాడు. ఎన్నిసార్లు చెప్పినా వినలేదు. వాడికీ, పిచ్చి మొక్కకీ ఏదో బంధుత్వం ఉంది. అది వాడికి పుట్టిందేనేమో? ఆ మొక్క బ్రతికుండడానికి కారణం వాడు రోజూ పోసే.... వెధవ బతుకు బతుకుతోంది పిచ్చిమొక్క! కంపు వెధవ బతుకు. నా బతుక్కి ఆధారం ఎవరు పోసే...?

రేపట్నుంచీ ఆచారేం చేస్తాడు? బండలాంటి బొజ్జ పెరిగి పెరిగి బద్దలైపోతుందేమో?

చలివేస్తోంది. చలి అనగానే పక్కవాటా చిన్నారావు జ్ఞాపకం వసాడు. అతనో రచయిత. అతనూ పదేళ్ళనించీ ఆ యింట్లోనే అద్దెకుంటున్నాడు. అతను బ్రహ్మచారి. వేసవి మండుటెండలో కూడా సింబాలిక్‌గా 'చలి' నే చూస్తాడతను. అదేంటంటే, "మంచు వేడిగా వుంటుందా, చల్లగా వుంటుందా?" అని అడుగుతాడు. చలి గురించి ఏదో కథలో అతను రాసిన వాక్యాలు జ్ఞాపకం వసున్నాయి.

"నగరం అంతా శ్మశానంలాగుంది. వర్షాలూ తుఫానుల కింద చల్లగా చప్పబడిపోయిన మానవత్వం.... ఇనప జోళ్ళ కింద నలిగి, తలవంచే గడ్డిపోచలు. తుపాకీ గుళ్ళని తప్పించుకునేందుకు, చావంటే భయపడే శవాలు కుళ్ళుకాలవల్లో తలలు దాచుకుని మూలుగులు.... కాల్చే ఉత్సాహం పోగొట్టుకున్నాయి తుపాకులు. క్రూరమృగాలకి ఆకలి చచ్చిపోయింది. దోచుకు దోచుకు అలసిపోయిన దొంగలకి దోచుకోడం వెగటుగా తోస్తోంది. బతికున్న శవాల్ని నక్కలూ, రాబందులూ తీరిగ్గా పీక్కుతింటున్నాయి. అంతా భీభత్సంగానూ, నిరుత్సాహంగానూ ఉంది. చావులాంటి చలి బరువుగా, చీకటిలాగ చిక్కగా అంతటా అలుముకుపోయింది. అగ్గిపుల్లలుకూడా చల్లగానే మండుతున్నాయి. విద్యుత్తుకూడా చీకటిలాగ వెలుగుతోంది. చైతన్యం, మన్నుతిన్న పాములాగ నిద్రముతుతో కదల్లేకపోతోంది. ఆకలికూడా మంచులాగ కాలుస్తుంది కాని, కొరకంచులాగ కాదు...."

నిజం! అటువంటి చలిలోనే ఇటువంటి పిచ్చిమొక్కలు మొలుస్తాయి.

పదేళ్ళనించీ రోజూ పగలూ, సాయంత్రం. రాత్రీ ఆ పిచ్చిమొక్క నాకు కనిపిస్తూనే ఉంది. తొమ్మిది గంటలకి ఆఫీసు కెళుతున్నప్పుడూ, సాయంత్రం ఆరింటికి ఇంటికొచ్చినప్పుడూ, రాత్రి పదింటికి కిటికీ తలుపులు మూసినప్పుడూ....రోజూ 'రొటీన్' గా కనిపిస్తుంది. నా రొటీన్ బ్రతుకు లాగ! ఆదివారం కూడా కనిపిస్తుంది. సినిమా కెళ్ళినప్పుడూ, సినిమానించొచ్చినప్పుడూ కనిపిస్తుంది. ప్రేమగా సావిత్రి జుత్తు వాసన చూస్తున్నప్పుడు పిచ్చిమొక్క మీంచి ఆచారి కంపు ముక్కుకి తగుల్తుంది. నా జీవితం మీద పెంచుకున్న నిరాశలాగ ఆ పిచ్చిమొక్కని ఇన్నాళ్ళూ భరిస్తున్నాను. ఇంక భరించలేను.

పదేళ్ళుగా సావిత్రితో ఆ గదిలో

పుట్టింది : 12-9-1946న భీమునిపట్నంలో. పెరిగింది : విశాఖపట్నంలో, చదివింది : ఛార్టర్డ్ ఎకౌంటెంట్, ఉద్యోగం : ఢిల్లీలో ఒక కంపెనీలో ఎకౌంటెంట్‌గా. కథలు పదేళ్ళుగా రాస్తున్నాను. రాసినవి ముప్పైదాటవు "పుట్టిన రోజు కానుక"తో మొదలై, 'గోడ', 'జెండా' వగైరా కథలు 'ఆంధ్రజ్యోతి' యువ, సృజన, ఆంధ్రపత్రికల్లో ప్రచురించబడ్డాయి. పోటీకి పంపించడం యిదే మొదటిసారి. నేను అభిమానించే కథకులు చాలామంది వున్నారు ముఖ్యంగా కొడవటిగంటి, రా. వి. శాస్త్రి. గురువుగారు కాళీపట్నం రామారావుగారు.

—మరువాడ రాజేశ్వరరావు



# పిచ్చిమొక్క





మయువాడు రాజేశ్వరరావు




## ఏదో.... బాద్ !

"అలహాబాద్ వెళుతున్నారట కదా!" అన్నాడిగాడి-రా.

"అంతకు ముందు హైదరాబాద్ వెళ్ళవలసిన పని తగిలింది" అన్నాడు ఖా.



"మొత్తంమీద ఏదో 'బాద్' తప్పదంటారు"

"హో....హో... పైసా మిల్నేకే బాద్" అన్నాడు ఖా.

★

వికలాంగుల వైద్యశాలలో పనిచేసే ఇద్దరు డాక్టర్లు వీధిలో పోతుంటే, దూరాన్నించి కుంటుతూ నడుస్తున్న ఓ వ్యక్తి కనిపించాడు.

"అతని మోకాలి ఎముక విరిగింది. అందుకే కుంటుతున్నాడు" అన్నాడు ఒక డాక్టర్.

"ఛ. ఛ., అదేమీ కాదు, అతని మడమ దెబ్బతిన్నది అందుకే కుంటుతున్నాడు"



అన్నాడు రెండో డాక్టర్. ఇద్దరూ వాదించుకుంటుండగా కుంటుతూ, నడుస్తున్న వ్యక్తి వాళ్ళని సమీపించాడు.

"మీకు దెబ్బతగిలింది మోకాలి మీదా! మడమమీదా," అడిగారు ఇద్దరు డాక్టర్లు అతన్ని.

అతను ఇద్దర్నీ చిరాగ్గా చూసి "నా కసలు ఎక్కడా దెబ్బతగల్లేదు– చెప్పు తెగింది అంతే" అనేసి చక్కా కుంటుతూ పోయాడు.

పి నాగేందర్, కుమార్

★

కాపరం చేసున్నా పిల్లలు పుట్టలేదు. సావిత్రిని ప్రేమిస్తున్నానా ? అని కొన్నిసార్లు నన్ను నేనే ప్రశ్నించుకున్నాను. సమాధానం దొరక్క, 'పెళ్ళాన్ని ప్రేమించడం ఏమిటి ?" అని నవ్వుకున్నాను. ఇందిరాగాంధి మంచిదా, జనతా కోతులమేళం మంచిదా అని కొన్నిసార్లు ప్రశ్నించుకున్నాను. నాకు తోచిన సమాధానాలు ఎక్కడో, ఎవరో అనగా విన్నట్టో చదివినట్టో అనిపించి ఊరుకున్నాను. పుట్టిందగ్గర్నించీ అన్ని ప్రశ్నలకీ ఎవరో చెప్పిన సమాధానాలే చెప్తాం మనం.... పిచ్చిమొక్కలాగ నిద్రపోతున్నాం మనం!

సావిత్రికి నా మీదనో, మరి పిచ్చిమొక్క మీదనో, లేక జీవితం మీదనో విసుగుపుట్టి పుట్టింటికెళ్ళి నాలుగు రోజులైంది.... అక్కడా కొన్నాళ్ళుపోతే విసుగుపుడుతుంది. అప్పుడు మళ్ళీ ఇక్కడికొచ్చేస్తుంది సావిత్రి. ఇంకెక్కడికెళ్తుంది? ఎక్కడికెళ్తుంది పిచ్చిమొక్క?

ఈ పదేళ్ళలోనూ చెప్పుకోతగ్గ విశేషాలేం లేవు. మార్పులేం లేవు. గాలి వీచినప్పుడు పిచ్చిమొక్క కూడా కదిలినట్లు జీవితంలో కొన్ని సంఘటనలు జరిగినయి....

ఆరేళ్ళ కిందట నాలుగో వాటాలో ఉంటున్న చొక్కనాధం పెళ్ళాం అరుంధతి, రచయిత చిన్నారావుతో "సంబంధం" పెట్టుకుందని, చాలా గొడవచేసేడు చొక్కనాధం. అరుంధతి అందగత్తె కాదు, చామన చాయగా ఉంటుంది ఎప్పుడూ నీరసంగా కనిపిస్తుంది చవగ్గా వచ్చే నేతచీరలు కట్టుకుంటుంది. ఆవిడ్నెలాగ మోహించేవని చిన్నారావునడిగితే చిన్నగా నవ్వేడు. ఆవిడ్ని చూస్తే జాలేసిందన్నాడు. ఆకలేసిన వాడికి అన్నం పెట్టినట్టే. ఇదీనూ! అన్నాడు. అన్ని సెక్సు పుస్తకాలూ బాహాటంగా తెచ్చుకు చదువుతాడే కాని, చొక్కనాధానికి సెక్సు తెలీదన్నాడు.

అరుంధతిని ఇంట్లోంచి పొమ్మని చొక్కనాధం అరుస్తూ, ఆవిడ జుట్టు పట్టుకుని ఈడుస్తూ, కొడుతూ వుంటే అడ్డుకోడానికి వెళ్ళిన మొగాళ్ళు అరుంధతి మీద 'అనుకోకుండా' చెయ్యివేసేరు. ఆడవాళ్ళంతా అరుంధతిని కేకలేసి చొక్కనాధంమీద సానుభూతి చూపించేరు. ఇదంతా చూసి చొక్కనాధం పిల్లలు ఆరుగురూ ఏడుపు లంకించుకున్నారు. (ఆరుగురు పిల్లల్నికన్న చొక్కనాధానికి సెక్సు తెలియకపోవడమేంటి ? కొంపదీసి ఆ పిల్లలారుగురూ నీకు పుట్టినవాళ్ళా ? అని అడిగేను చిన్నారావుని. "ఛ! ఛ! అదేం లేదు. ఈమధ్యనే రెండుసార్లు ఆవిడమీద 'జాలి' పడ్డాను. కాని, ఆ పిల్లలారుగురు చొక్కనాధానికి పుట్టినవాళ్ళే. పిల్లల్ని కన్నంతమాత్రాన సెక్సు తెలిసినట్టు కాదు' అన్నాడతను). ఆఖరికి, మొగాళ్ళందరూ చెప్పినమీదటా, అర్ధరాత్రి దాటినమీదటా అలిసిపోయి, శాంతించేడు చొక్కనాధం. ఆవిడ్ని ఇంట్లో ఉండనిచ్చేడు. (ఉండనివ్వకేంచేసాడు ? ఆరుగురు పిల్లలో పాటు ఇంటిచాకిరీ ఎవరు చేస్తారు ? అంటాడు చిన్నారావు). ఆ గొడవంతటిలోనూ చిన్నారావుని 'పోకిరీ వెధవ' అని అందరూ తిట్టినా, అందరి దృష్టిలోనూ అతనొక చిన్న హీరో అయిపోయేడు.

అరుంధతి చిన్నారావుతో సంబంధం పెట్టుకున్నందువల్ల చొక్కనాధానికి వొచ్చిన నష్టమేంలేదు. నిజానికి అందువల్లనే అతని 'పాప్యులారిటీ' పెరిగింది. నలుగురి దృష్టిలోనూ పడ్డాడు. అడపాతడపా అరుంధతిని పబ్లిక్కులో తిడుతూ, కొడుతూ తన పాప్యులారిటీ నిలబెట్టుకుంటూ వస్తున్నాడు ఇప్పటివరకూ! ఇదంతా జరిగిన రోజు

---

### ఔను నిజం!

**1930** జులైలో జేమ్స్‌హర్గిస్, చార్లీ క్రైటన్ అనే ఇద్దరు వ్యక్తులు ఒక ఫోర్డు కారును న్యూయార్క్ నుంచి లాస్ఏంజెల్సు వరకు తోలి మళ్ళీ వెనక్కు (రివర్స్)లో బండిని నడిపారట. ఆ ప్రయాణానికి 42 రోజులు పట్టింది. వారు తోలిన దూరం 11,550 కిలో మీటర్లు.

---

అందరికీ కొత్తగా అనిపించినా తరవాత రవాత రొటీన్‌గానే అనిపించింది. కళాకారులు మన సెంటిమెంట్స్ గురించి ఏవేవో రాస్తారు కాని, మనం పిచ్చిమొక్కలం కామా ?....

పిచ్చిమొక్క!

కళ్ళకెదురుగా కదలకుండా, మెదలకుండా పడుకున్నుంది.

ఎనిమిదో వాటా రామ్మూర్తిగారింట్లో గోడ గడియారం పదకొండుగంటలు కొట్టింది. ఇంకా మూడుగంటలసేపు ఆగాలి. అంతా నిర్మానుష్యం కావాలి! ఫ్లాస్క్‌లోంచి టీ కప్పులో పోసుకుని ఒక ఒక చుక్క పీల్చి, సిగరెట్ వెలిగించేను.

జరిగినప్పుడు "రొటీన్ కాద" నిపించిన మరో సంఘటన రెండేళ్ళ కిందట జరిగింది తొమ్మిదో వాటాలోని సుమతి మొగుడు ఆవిడ్ని, పిల్లల్ని దిక్కుమాలిన వాళ్ళని చేసి రోడ్డు మీద ఏక్సిడెంట్‌లో

సర్ప [నైట్ పిల్స్]

(మదన కామేశ్వరి గులిగా)



బలక్షీనత, ఒళ్ళు బలక్షీనత, నిద్ర లేక బాధపడే వారు, చిన్నతనములో తెలియక చేసిన తప్పువల్ల మానసికంగా బాధపడేవారు, జీవిత సుఖం లేనివారు, పిల్లలు లేనివారు, ఇంక అన్ని బలహీనతలు, మన సిద్ధ వైద్యముతో నయమవుతుంది. వెంటనే మా సిద్ధ సంజీవి అయిన "సర్ప" వాడండి.

30 మాత్రలు 25-00. 60 మాత్రలు 40-00 వి.పి.పి. చార్జీ 5-00. మందు కావలసినవారు ముందు డబ్బు పంపించి మందు పుచ్చుకోవలయును. 30 మాత్రలకు తక్కువ పంపము.

**Karthikeya Vaidyasalai,**
PALNI P.O. Pin 624601.
Phone 606.

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక పిపా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:
Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)

దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!



దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొంద లేనివారు, హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టు ద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.

డా॥ దేవర,
5/1, బ్రాడిపేట, గుంటూరు-2

బ్రాంచి: రత్నా టాకీస్‌వద్ద, తెనాలి, ఫోన్: 551


చచ్చిపోయేడు. అప్పుడు ఆవిడా, పిల్లలూ హృదయ విదారకంగా ఏడిచేరు. ఆవిడ భోరుమని ఏడుస్తూ చేతిగాజులు గోడకేసి బద్దలు కొట్టుకుని, గోడమీద తల బాదుకుని ఒకసారి వెక్కి వెక్కి, మరోసారి కుళ్ళి కుళ్ళి ఏడుస్తూ వుంటే అందరూ, ఆఖరికి ఆచారిగాడుకూడా- కళ్ళంట నీళ్ళు పెట్టుకున్నారు. నెల తిరిగేసరికి ఆవిడ్ని ఇల్లు ఖాళీ చేయించి వీధినపెట్టేడు ఇంటి ఓనరు కూర్మయ్య. "ఎక్కడికి పొమ్మంటార"ని ఏడుస్తూ పోయిందావిడ. పదో, పాతికో ఆవిడ చేతిలో పెట్టడం తప్ప ఎవరూ, ఏమీ చెయ్యలేకపోయేరు. ఎవరి అర్ధాకలి బతుకులు వాళ్ళవి. ఎవరి భయం బతుకులు వాళ్ళవి. ఎవరూ పట్టించుకోలేదు. ఎక్కడికిపోయిందో ఆవిడ?

ఇప్పుడు తల్చుకుంటే ఆ సంఘటన కూడా రొటీన్‌గానే అనిపిస్తోంది. దిక్కులేని వాళ్ళ కోకొల్లలు ... ఏడ్చిన సుమతి పిచ్చిమొక్కలాగ అనిపించలేదు. పిచ్చిమొక్కలు ఏడవ్వు. చూస్తూ వూరుకున్న మేమందరం పిచ్చి మొక్కల్లాగే అనిపించింది.

'అన్నిటికీ ఈ పిచ్చిమొక్కే కారణం' అనిపించింది. "ఎలా బతికేది దేవుడా!" అని కొందరనుకునేటప్పటి, "బతుకులో ఈ అనంత దీర్ఘనిద్ర యేమిటి. పిచ్చిమొక్కా!" అనుకుంటాన్నేను అప్పుడప్పుడు.

ఈ పదేళ్ళలోనూ వచ్చిన తుఫానులూ, వరదలూ, వడగాడ్పులూ, చలి చావులూ, ఎలక్షన్లూ, గవర్న్‌మెంట్లూ, కొట్లాటలూ, బాష్పవాయు ప్రయోగాలూ, సినిమాలూ, ఉపన్యాసాలూ, ఆలిండియా రేడియో వార్తలూ, ఆఫీసరూ, ఫెళ్ళూ, ఇంక్రిమెంటూ, పిక్నిక్‌లూ, అరుంధతీ, సుమతీ, సావిత్రి, ఉచ్చకంపూ, పిచ్చిమొక్కా.... అంతా "రొటీన్, రొటీన్ పరమ రొటీన్"గా అనిపిస్తోంది.

అర్ధరాత్రి రెండు గంటలైంది. అన్ని వాటాలవాళ్ళూ నిద్రపోతున్నారు. రోడ్డుమీదెవరూ లేరు. కిటికీ దగ్గర్నించి లేచి, వీధి తలుపు తీసుకుని, పెరటి గోడ దగ్గరికి వెళ్ళేను. అన్నేళ్ళుగా అసహ్యించుకుంటున్న పిచ్చిమొక్కని వొకసారి చూసేను. చేతులకి పాత గుడ్డలు చుట్టుకున్నాను. పిచ్చిమొక్కని రెండు చేతుల్తోనూ మొదలంటా పట్టుకుని, పళ్ళు బిగించి శక్తినంతా వుపయోగించి వొక్క లాగు లాగేను. అది రాలేదు. నేనూ ప్రయత్నం ఆపలేదు. కుస్తీ పట్టగా పట్టగా ఆఖరికి పిచ్చిమొక్క గోడలోంచి వూడొచ్చింది. దానితోపాటు రెండు యిటుకలుకూడా వూడి నేలమీద పడ్డాయి. కొంత మట్టికూడా నేలమీద రాలింది.

అప్పుడే నా భుజంమీద ఒక చెయ్యి పడింది. ఉలిక్కిపడి అటు చూసేను. ఎక్కడ్నించి చూసేడో, ఎలా చూసేడో, ఎప్పుడొచ్చేడో.... పోలీసు కానిస్టేబులు.

"పద స్టేషనుకి" అన్నాడు.

"ఎందుకు?" అన్నాను. భయంవేసింది.

"ఎందుకో, స్టేషన్లో చెప్తాను పద!" అన్నాడు జవాను.

నాకేం చెయ్యాలో తోచలేదు. ఆ రాత్రివేళ రుజువూ, సాక్ష్యంకూడా లేకుండా ఒంటరిగా పోలీసువాడి వెంట స్టేషనుకెళ్ళడం అంటే ... వణుకు పుట్టింది. ఆ చలిలోకూడా చెమటలు పోసేయి.

"అయిదు రూపాయలివ్వండి, ఒదిలేస్తాను" అన్నాడు పోలీసు.

అయిదు రూపాయల నోటూ, పిచ్చిమొక్క--బ్రాహ్మడికి దక్షిణా తాంబూలం ఇచ్చినటు అతని చేతిలో పెట్టేను.

అయిదు రూపాయలు జేబులో పెట్టుకుని పిచ్చిమొక్కని దూరంగా విసిరేసి వెళ్ళిపోయేడు కానిస్టేబిల్.

మొక్క పీకేసిన చోట గోడ వేపు చూసేను. చీకట్లో సరిగా కనిపించలేదు కాని, అక్కడ అంతకి కొన్ని క్షణాల ముందరి వరకూ నిద్రపోయిన నిద్రమొక్క--కాదు చలిమొక్క--కాదు పిచ్చిమొక్క ఇకలేదు. నాకు కొత్తగా అనిపించింది. గుండె వేగంగా కొట్టుకుంటోంది. ఏదో ఎక్సైట్‌మెంట్....

* * *

ఇంటి ఓనరు కూర్మయ్యగారు అరుస్తున్నారు. నాగోడ "విరక్కొట్టే"వంటున్నాడు. నా మొక్క పీకడానికి నీకేం హక్కుందన్నాడు. ఇవాళ ఇదైంది, రేపు ఇంకొటౌవుతుందన్నాడు. నే చెప్పింది వినిపించుకోకుండా అరుస్తున్నాడు. నువ్వు మొక్కని పీకడం ఆచారిగారు చూసేరన్నాడు. "అవును. చూసేన"న్నాడు ఆచారి. "ఇదేం పనండీ" అంటే "అదేం పనయ్యా" అని అందరూ నన్నే అన్నారు. 'పిచ్చిపట్టిందేమో' అని ఒకరూ, 'దెయ్యం పట్టింద'ని మరొకరూ అన్నారు. నేనెందుకు ఆ మొక్కను పీకవలసివచ్చిందో చెప్పాలని ప్రయత్నించేను కాని, నాకు చేతకాలేదు.

ఇదే సందట్లో, అవకాశం పోనివ్వకుండా "లంజముండా, ఆ చిన్నారావుగాడి కోసమేనా ఏ దొంగచూపులు?"

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు
★ ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
ప్రభుత్వ హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట ........ విజయవాడ-2.





అంటూ అరుంధతి వీపుమీద వొక్కటి తగిలించుకుని అందరి దృష్టినీ కొన్ని క్షణాలసేపు ఆకర్షించుకున్నాడు చొక్కనాధం. చిన్నారావు ఆ చుట్టు పక్కలెక్కడా కనిపించలేదు.

"వెంటనే కొత్తగోడ కట్టిస్తావా, లేదా?" అని అరిచేడు కూర్మయ్యగారు. నేను కట్టించనని గట్టిగానే జవాబు చెప్పేను. "వెంటనే వాటా ఖాళీ చేసెయ్య" మనీ, లేకపోతే "ఏం చేస్తానో చూస్కో" మనీ వార్నింగిచ్చి వెళ్ళిపోయేడు కూర్మయ్యగారు నాకు మరో ఇల్లు దొరకగానే ఖాళీ చేసేస్తానని నేనూ గటిగానే చెప్పేను. అతని గూండాలని గురించి విన్నది తల్చుకుని భయం వేసి, మరో ఇల్లు త్వరలోనే చూసుకోవాలని నిశ్చయించుకున్నాను.

గోడ మీద మొక్క పీకేసిన చోట ఉచ్చపోస్తూ "ఏం చేస్తావో చూస్తా" నన్నట్టు నావేపు చూసేడు ఆచారి.

"ఆడవాళ్ళు చూస్తున్నారనే సిగ్గేనాలేదు, దొంగ ముండాకొడుక్కి" అని మనసులోనే ఆచారిగాడిని కసితీరా తిట్టుకున్నాను.

* * *

అదె కొంపకోసం వీధినపడి తొమ్మిదో రోజులైంది.

"రొటీన్"గా కనిపిస్తోందని పిచ్చి మొక్కని పీకినందుకే వీధినపడ్డావు. రొటీన్‌గా ఉన్నాయని బ్రతుకులు మార్చడానికి ప్రయత్నించే వాళ్ళ అవస్థ ఎలా ఉంటుందో ఊహించుకో" అన్నాడు చిన్నారావు, జరిగింది విన్నాక.

వీధినపడ్డ తొమ్మిదో రోజుకి ఎలాగైతేనేం ఇప్పుడుంటున్నదానికన్న చిన్నదీ, అద్దె యెక్కువదీ మరో యింటి వాటా అదెకి దొరికింది. ఆఫీసులో నలుగురి దగ్గర అప్పుచేసి ఒకనెల అద్దె అడ్వాన్సిచ్చి తాళాలు పుచ్చుకుని యింటికి బయల్దేరేను. శ్రీమతికి జరిగిందంతా రాయాలని దారిలో కవరొకటి కొన్నాను.

ఇంటికొచ్చేసరికి పసుపు మరకల పోస్టు కార్డు కనిపించింది. "నీ భార్య చి॥సౌ॥ సావిత్రి నెల తప్పినదని తెలియజెయ్యడానికి సంతోషిస్తున్నా"నంటూ మావగారు రాసేరు. నా మనసంతా ఆనందంతో నిండిపోయింది. నా జీవితంలోంచి కూడా పిచ్చి మొక్క అదృశ్యమైపోయిందనిపించింది.

ఇల్లు ఖాళీ చేసేస్తున్నాననీ, నేను తండ్రిని కాబోతున్నాననీ - రెండు శుభవార్తలూ చిన్నారావుకి చెప్పేను

"ఇప్పటికి ఇవన్నీ ఏవో మార్పుల్లాగ కనిపించొచ్చు కాని, ఇవీ రొటీన్‌గా మారిపోతాయి కొన్నాళ్ళకి. జీవితంలో ఉన్న "రొటీన్‌నెస్" పిచ్చిమొక్కలో పోదు" అన్నాడు చిన్నారావు. వెంటనే మాట మారుస్తూ, "గోడమీద అన్నేళ్ళుగా బతుకుతూవచ్చిన పిచ్చి మొక్క పీకి పారేయగానే చచ్చిపోయి. ఎండిపోయిందోయ్. నిన్న దాన్తో చలి కాచుకున్నాను. వేడిగానే మండిందు సుమా." అన్నాడు నవ్వుతూ.

## ఔను నిజం!

పింగోలు విజేత తానురేను ఎదుట ఎవరైనా హాస్యంగా ఏ సంగతి చెప్పినా వెంటనే ఆ వ్యక్తిని తంపించే వాడట!


వరిబీజాలు (బుడ్డి)లకు ఆపరేషన్ లేకుండా మందుల ద్వారా బాగుచేయబడును
స్వయంగా రండి





నరముల బలహీనత, శుక్ల నష్టము, శీఘ్ర స్ఖలనము, దాంపత్య జీవితమునందు అసంతృప్తి ఇతర సెక్సు సమస్యలకు, సుఖవ్యాధులు (V. D) చర్మవ్యాధులు ఏ రకమయినను పోస్టు ద్వారా చికిత్స కలదు. వివరాలకు 50 పైసల స్టాంపులు పంపండి.
Dr. BABA
బాబా అండ్ కో ఆస్పత్రి,
తాలూకా ఆఫీసు ఎదుట, విజయవాడ—3.



ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన మొదల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.
Address
Samaj Kalyan (R.L. 78)
(P. O) Katri sarai (Gaya)